ChimataMusic.com
Patha Patala Parnasala

# ఏ గీత గీసినా నీ రూపమే

చిత్రం: ముత్తైదువ (1979)

పాడినవారు: బాలు

సంగీతం: కె.వి. మహదేవన్

గీత రచయిత: ఆచార్య ఆత్రేయ

---

పల్లవి:

ఏ గీత గీసినా నీ రూపమే..

ఏ గీత గీసినా నీ రూపమే

ఏ గీతి పాడినా నీ గానమే

రతివో.. భారతివో.. అనురాగవతివో

ఎవరివో.. ఎవరివో.. నీవెవరివో

ChimataMusic.com

ఏ గీత గీసినా నీ రూపమే Patha Patala Parnasala

చరణం 1:

దివి నుండి వచ్చిన దేవతవో

భువిలోన వెలసిన మోహినివో

మిసమిసల అందాల రసరాగ లతవో

అసమాన లావణ్య కుసుమానివో

ఎవరివో.. ఎవరివో.. నీవెవరివో

ఏ గీత గీసినా నీ రూపమే

చరణం 2:

కాళిదాసుని దివ్య కావ్యనాయికవో

కణ్వముని కనువెలుగు శకుంతలవో

మధుమాస శుభవేళ మాధవుని రాకకై..

మధుమాస శుభవేళ మాధవుని రాకకై..

ఎదురుతెన్నులు చూచు రాధికవో

ఏ గీత గీసినా నీ రూపమే

<u>చరణం 3:</u>

అజంతా గుహలోన చిత్రానివో

అమరావతీ సీమ శిల్పానివో

రామప్ప గుడిలోన రమణీయ భంగిమల..

రక్తినొలికించే నర్తన బాలవో

ఎవరివో.. ఎవరివో.. నీవెవరివో

ఏ గీత గీసినా నీ రూపమే

ChimataMusic.com
Patha Patala Parnasala